ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ నేత

కవితను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రశాంత్‌రావు

వంగూరు, జనవరి 18 : జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని తన నివాసంలో మండలంలోని కోనేటిపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు కోట్ల ప్రశాంత్‌రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంతోపాటు ఉమ్మడి జిల్లా రాజకీయాలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరిస్తూ పోరాటాలు నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత సూచించినట్లు ప్రశాంత్‌రావు తెలిపారు.

సర్వేలను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ అమరేందర్

సర్వేను పరిశీస్తున్న అదనపు కలెక్టర్ అమరేందర్

అచ్చంపేట రూరల్, జనవరి 18 : ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్‌కార్డుల జారీ, రైతుభరోసా సర్వేలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అమరేందర్ అధికారులను సూచించారు. గతంలో వ్యవసాయం చేస్తూ ప్రస్తుతం వ్యవసాయేతర భూమిగా మార్చి ఇటుకబట్టీలతో పాటు, చేపల పెంపకం, ఇండ్ల నిర్మాణం చేపట్టిన రైతుల భూములను గుర్తించి రైతు భరోసాలను నిలిపివేయాలన్నారు. శనివారం మండలంలోని చందాపూర్ గ్రామాన్ని సందర్శించి మండల అధికారుల బృందం చేపట్టిన సర్వేను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. సర్వేను పారదర్శకంగా సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో మధుసూదన్‌గౌడ్, హౌజింగ్ డీఈ ఈ ఆనంద్‌రెడ్డి, డీటీ మేమ్లానాయక్, ఆర్ఐ బలరాం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బాలరాజు, పీఆర్ఏ ఈఈ రమేశ్, అగ్రికల్చర్ ఏవో కృష్ణయ్య, ఏఈవో ప్రియా, విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నరేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

లబ్ధిదారులను ఎంపిక చేయాలి

చారకొండ, జనవరి 18 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలపై క్షేత్ర స్థాయిలో పారదర్శకంగా లబ్ధిదారులు ఎంపిక చేపట్టాలని అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి, మండలంలో నిర్వహిస్తున్న సర్వే గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సర్వేను గ్రామాల్లో ఈనెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలన్నారు. 21న గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి సర్వే నివేదికలను జిల్లా అధికారులకు పంపించాలని చెప్పారు. కార్యక్రమంలో తాసీల్దార్ సునీత, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, డీటీ విద్యాధరి రెడ్డి, ఎంపీవో వెంకటేశ్, ఆర్ఐ భరత్, పంచాయతీ కార్యదర్శి గణేశ్, ఏఈవోలు పాల్గొన్నారు.

వైద్య సేవలు అందించడంలో జాప్యం చేయొద్దు

- కలెక్టర్ సంతోష్

కొత్రలో పథకాల అమలుపై కలెక్టర్‌తో మాట్లాడుతున్న గ్రామస్తులు

వెల్దండ, జనవరి 18 : ప్రజలకు వైద్య సేవలు అందించడంలో జాప్యం చేయొద్దని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం మండలంలోని కొత్ర గ్రామంలో పల్లె దవాఖానను ఆయన తనిఖీ చేశారు. అంతకముందు భూముల సర్వేను పరిశీలించి పకడ్బందీగా సర్వే చేయాలని సూచించారు. అలాగే వన నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె దవాఖానలో జ్వరాలు, నొప్పులు, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, వెల్దండ తాసీల్దార్ కార్తీక్‌కుమార్, కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.

ప్రభుత్వం చెప్పేది ఒకటి.. చేసేది మరోకటా ?

ప్రభుత్వం ఒకటి చెబితే క్షేత్ర స్థాయిలో అధికారులు చేసేది మరోకటి అవుతుందని ప్రజలు కలెక్టర్‌ను ప్రశ్నించారు. శనివారం వెల్దండ మండలం కొత్రలో పర్యటించిన కలెక్టర్ సంతోష్‌ను గ్రామస్తులు, స్థానిక నాయకుడు బాలస్వామి ప్రజాపాలన దరఖాస్తులపై కలెక్టర్‌తో మాట్లాడారు. గ్రామంలో దాదాపు 800 మంది రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటే కేవలం 40 మంది పేర్లు రావడం ఏమిటని ప్రశ్నించారు. గృహజ్యోతి పథకంలో జీరో కరెంట్ బిల్లు కేవలం 25శాతం మందికే వస్తుందన్నారు. ఫ్రీ సీలిండర్ల జాడే లేదని కలెక్టర్ ముందు వాపోయ్యారు. గ్రామస్తులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాజు, సత్యం పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

- బోగస్‌గా మారిన గ్యారెంటీలు
- 90 శాతం అమలు చేస్తున్నామని చెప్పడం సిగ్గుచేటు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శశిధర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న నాగం శశిధర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, జనవరి 18: ఆరు గ్యారెంటీలను ముందుకేసి ప్రజలను నమ్మబలికి గెలిచిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగం శశిధర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ఆయన మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నో హామీల్లో ముఖ్యమైన ఆరు గ్యారెంటీకే దిక్కులేకుండా పోయిందని, బోగస్ గ్యారెంటీగా మారాయన్నారు. ఈ పథకాల విషయంలో ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు 90 శాతం పూర్తయినట్లు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మహిళాలకు ఫ్రీ బస్సులు తప్పా ఏఒక్కటి అమలు కాలేదని, అదికూడా ప్రయాణానికి అనుకూలంగా బస్సులను పెంచి నడిపించడం లేదని పేర్కొన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంట్ అక్కడక్కడ మాత్రమే అమలవుతుందని, పూర్తిస్థాయిలో వినియోగదారులు అందడం లేదని చెప్పారు. మహిళలకు మహాలక్ష్మి పేరుతో రూ.2500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఇప్పటి వరకు రూ.2లక్షల వరకు రుణమాఫీ కాని రైతులు ఉన్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు పథకానికి రైతు భరోసా అని పేరుమార్చి రైతులను మర్చిపోయారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద నగదు అందించిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. భూమిలేని రైతులకు రూ.15వేలు ఇవ్వలేదని, ఉద్యోగాల భర్తీ లేదని, నాలుగు లక్షల నోటిఫికేషన్లు వేయాల్సి ఉండగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఫెన్షన్ దారులకు రూ.4వేలు అందించలేదని, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో తూతూ మంత్రంగా సర్వేలు చేయిస్తూ ఇప్పటికే ఏఒక్క గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను అమలుచేసేంత వరకు పోరాటం చేస్తామన్నారు. ఆడ బిడ్డలకు రూ.లక్ష ఇస్తే వాటిని తోడుగా తులం బంగారం ఇస్తామన్న హామీ ఇప్పటికీ అమలు కాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ డబ్బులనే లబ్ధిదారులకు అందజేస్తున్నారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అర్థం రవి, బాల గౌడ్ లక్ష్మయ్య, పాండు, చారి పాల్గొన్నారు.

వంద పడకల దవాఖానకు స్థల పరిశీలన

కల్వకుర్తి/ఊర్కొండ, జనవరి 18 : కల్వకుర్తి పట్టణంలో వంద పడకల ప్రభుత్వ దవాఖాన నిర్మాణానికి శనివారం కలెక్టర్ సంతోష్ స్థల పరిశీలన చేశారు. పట్టణవాసులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా నూతన దవాఖాన నిర్మించేందుకు వీలుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసేందుకు ఆర్డీవో శ్రీనునాయక్‌తో కలిసి కలెక్టర్ పట్టణంలోని 99 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో డబుల్ బెడ్రూం ఇళ్ల సమీపంలోని ఐదు ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. దవాఖాన నిర్మాణానికి అవసరమైన విధంగా స్థల విస్తీర్ణం, రోడ్డు అనుసంధానం భౌగోళిక పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అధికారులు మరోసారి స్థలాన్ని పునఃపరిశీలన చేసి దవాఖాన నిర్మాణానికి అనుకూలంగా ఉంటే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వంద పడకల దవాఖానను అత్యాధునిక సదుపాయాలతో నిర్మించనుందని, ఇది స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎంతో ఉపకరిస్తుందని కలెక్టర్ చెప్పారు. అలాగే ఊర్కొండ పేట గ్రామంలో కలెక్టర్ సంతోష్ పర్యటించి ప్రజా దవాఖాన, నర్సరీలను పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఉన్న ఊర్కొండపేట ఆంజనేయ స్వామిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీను, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

బల్మూరు, జనవరి 18 : మండలంలోని కొండనాగుల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణ పనులను ఏఈ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. పనులను నాణ్యతగా ఉండాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా తక్కువ రోజుల్లోనే నూతన భవనం స్లాబ్ పనులను వేయగా, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దివ్యాంగుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడి ఎన్నిక

అచ్చంపేట టౌన్, జనవరి 18 : జిల్లా దివ్యాంగుల విభాగం విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యుడిగా రాజశేఖర్‌ను శనివారం కలెక్టర్ బాదావత్ సంతోష్ నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్రాబాద్‌మండలం వటవర్లపల్లి గ్రామానికి చెందిన ఆయన జిల్లా అధ్యక్షుడిగా దివ్యాంగుల హక్కుల కోసం నిరంతరం ఎన్నో పోరాటాలు చేశానన్నారు. ఈ అవకాశం కల్పించిన కలెక్టర్‌కి, స్త్రీ, శిశు దివ్యాంగదుల సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకానికి దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా కమిటీ సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొడావత్ రవి, జిల్లా ఉపాధ్యక్షుడు దేవేందర్, జిల్లా కోశాధికారి గట్టు రఘునందన్‌రెడ్డి, శంకర్, కావలి, వెంకటయ్య, కొల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నారాయణ్ముడు, బండి ఆసన్న, రామకృష్ణారెడ్డి, మాచర్ల రవి, గణేశ్‌కుమార్, మల్లయ్య, విజయ్, సుజాత, అంజి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యాసహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మినరల్ వాటర్‌ప్లాంట్‌ను వితరణ చేస్తున్న చక్రధర్‌రావు

లింగాల, జనవరి 18 : దాతలు అందిస్తున్న విద్యాసహకారాన్ని సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని అవుసలికుంటలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం గ్రామానికి చెందిన రంగినేని చక్రధర్‌రావు మినరల్ వాటర్ ప్లాంట్, ప్రతి విద్యార్థికి వాటర్ బాటిళ్లను వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పాండురంగం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నాగమణి, మాజీసర్పంచ్ బండిఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యాయులు హరికృష్ణ, రేష్మా పాల్గొన్నారు.

సంజాపూర్ సీసీ రోడ్డు ప్రారంభం

కల్వకుర్తి, జనవరి 18 : కల్వకుర్తి మున్సిపాలిటీలోని సంజా పుల్ గ్రామంలోకి వెళ్లే సీసీ రోడ్డును శనివారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. 167కే జాతీయ రహదారి నుంచి సంజా పుల్ గ్రామంలోకి దాదాపు కిలో మీటర్ మేర హైమాస్ట్ లైట్లతో కూడిన సీసీ రోడ్డును నిర్మించారు. గ్రామానికి రోడ్డు వేయాలని గ్రామస్తులు పాలకులను కోరుతున్న నేపథ్యంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టి పనులు ప్రారంభింపజేశారు. రోడ్డు పూర్తికావడంతో గ్రామస్తులతో కలిసి రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. రోడ్డు కల సాకారం చేసిన మున్సిపల్ చైర్మన్‌ను గ్రామస్తులు అభినందించారు.

వ్యవసాయ పొలాల్లో చిరుత సంచారం

కోడేరు, జనవరి 18 : కోడేరు శివారులోని వాగువొడ్డు సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాల్లో శుక్రవారం రాత్రి చిరుత పులి సంచరించడంతో పరిసర వ్యవసాయ పొలాల రైతులు భయాందోళనకు గురవుతున్నారు. శనివారం ఉదయం వ్యవసాయపొలాలకు వెళ్తున్న కొందరు రైతులకు చిరుత పాదం గుర్తులు పడటాన్ని గమనించినట్లు వారు తెలిపారు. ఇటీవల కాలంలో జొన్నల బొగుడ రిజర్వాయర్ సమీపంలో ఉన్న గట్లపై నుంచి చిరుత సంచారం ఉన్న సంగతి తెలిసిందే. కాగా శనివారం ఉదయం ఖానాపూర్ నుంచి వెళ్తున్న వాగువొడ్డు సమీపంలో ఉన్న వ్యవసాయపొలాల నుంచి చిరుత వెళ్లినట్లు ఆనవాళ్లు ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చిరుత సంచరించకుండా అటవీశాఖ అధికారులు బోన్‌ద్వారా పట్టుకొని అడవిలోకి తీసుకెళ్లాలని రైతులు కోరుతున్నారు.

ఆరోగ్య కేంద్రాల తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి

బిజినేపల్లి, జనవరి 18 : బిజినేపల్లి తోపాటు మండలంలోని పాలెం గ్రామాల్లోని ఆరోగ్య కేంద్రాలను శనివారం జిల్లా టీకాధికారి రవికుమార్‌నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స కోసం నిర్వహిస్తున్న రక్త పరీక్షకు తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు పంపించాలన్నారు. 12 రకాల వ్యాక్సినేషన్ నిల్వలను పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాల గురించి వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, కిరణ్‌కుమార్, ఆంజనేయులు గంగ, కుమార్ పాల్గొన్నారు.

సారా బట్టీలపై ఎక్సైజ్ దాడులు

- ముగ్గురిపై కేసు నమోదు

లింగాల : బెల్లం పానకాన్ని పారబోస్తున్న ఎక్సైజ్ శాఖ సిబ్బంది

లింగాల, జనవరి 18 : మండలంలోని ధారారం, పద్మన్నపల్లి, చెన్నంపల్లి గ్రామాల్లో శనివారం సారా బట్టీలపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ ఎస్సై రమణయ్య మాట్లాడుతూ ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ అధికారిణి గాయత్రి ఆధ్వర్యంలో సారా బట్టీలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 12 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం పద్మన్నపల్లి గ్రామానికి చెందిన ముడావత్ బుజ్జి, కాట్రావత్ అనుషా, ధారారం గ్రామానికి చెందిన వడ్డ్యనీల అనే ముగ్గురిపై కేసున మోదుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెల్కపల్లి, నాగర్‌కర్నూల్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, జనవరి 18 : కల్వకుర్తి మండలం తర్నికల్ తండా, కుర్మిద్ద, జీడిపల్లి తండాల్లో శనివారం మహబూబ్‌నగర్ డీఎఫ్‌టీ, కల్వకుర్తి ఎక్సైజ్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. కుర్మిద్ద గ్రామంలో కిరాణ షాపులో సోదాలు నిర్వహించి 30 కిలోల బెల్లం, 20కిలోల పటికను స్వాధీనం చేసుకుని కిరాణ వ్యాపారి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. దాడుల్లో ఏఈఎస్ సుధాకర్ గౌడ్, డీటీఎఫ్ ఎస్సై రాజేందర్ పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, జనవరి 18 : మండలంలోని టాకూర్‌తండాపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి 250 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. సారా తయారు చేస్తున్న ముగ్గురు వ్యక్తుల నుతాసీల్దార్ విజయ్‌కుమార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో సారా నిర్మూలన కోసం ఈనెల 16 నుంచి వచ్చే నెల15వ తేదీ వరకు నెల రోజులపాటు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టామని అందులో భాగంగానే శనివారం టాకూర్‌తండాపైదాడులు చేశామన్నారు. అలాగే తండాలో గిరిజనులతో అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో సీఐ నాగిరెడ్డి, గద్వాల జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ సైదిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధులను నివారించాలి

అవగాహన కల్పిస్తున్న వెటర్నరీ డాక్టర్ ప్రవీణ్‌కుమార్

తాడూరు, జనవరి 18 : ప్రస్తుత పరిస్థితుల్లో పశువుల్లో గర్భకోశ వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు తీసుకొని నివారణ చేపట్టినప్పుడే పశు సంపద గణనీయంగా పెరుగుతుందని వెటర్నరీ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎట్టి ధల్‌పల్లి గ్రామంలో పశువులకు గర్భకోశ వ్యాధులు సోకకుండా ముందస్తు నివారణ చర్యలను తీసుకోవాలంటూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో సంతానోత్పత్తి తక్కువగా ఉండడం మూలంగా పశువుల పెంపకందారులు ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను అధిగమించేందు కోసమే ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల ఎదుగుదల సక్రమంగా మేత మేయకపోవడం, నీరసంగా ఉండడం వంటి సమస్యలు పశువుల్లో కనబడినట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొచ్చి ముందస్తు టీకాలు వేయడం మూలంగా సమస్యను అధిగమించవచ్చన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది రమేశ్, గోపాల మిత్రలు రవిగ రెడ్డి పర్వతాలు, జగన్‌రెడ్డి, ఆనంద్, గోపాల్, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LIC
We are Hiring
ప్రభుత్వరంగ సంస్థ అయిన LIC సంస్థలో
LIC సంస్థ నుండి
కెరియర్ ఏజెంట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము
అర్హత: 10th పాస్
స్టైఫండ్: నెలకు 7,000+ ఆకర్షణీయమైన కమీషన్
సదుపాయాలు: మెడికైమ్, గ్రాట్యూటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ & ఇతర సదుపాయాలు
వయస్సు: 21 సం. లు నిండి ఉండాలి.
Cell: 7337069988, 9440238948

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రియల్ ఎస్టేట్
★ ప్రజా రియల్ ఎస్టేట్ కల్వకుర్తి టౌన్‌లో ప్లాట్లు మరియు ఇండ్లు అమ్మదలచిన వారు, కొనదలచిన వారు సంప్రదించండి.
సెల్: 9059211546.
NT-MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కుక్కల దాడిలో ఎనిమిది గొర్రెలు మృతి

కొల్లాపూర్ రూరల్, జనవరి 18 : కొల్లాపుల్ మున్సిపాలిటీ 2వ వార్డు చుక్కాయిపల్లిలోని చెన్న మోని వెంకటస్వామికి చెందిన 8 గొర్రెలు. శుక్రవారం రాత్రి కుక్కల దాడిలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న 3వ వార్డు కౌన్సిలర్ మాచుపల్లి బాలస్వామి, ఘటనా స్థలానికి వెళ్లి మృతి చెందిన గొర్లను పరిశీలించి గొర్ల యజమాని చెన్నమోని వెంకటస్వామికి పరామర్శించి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామని అలాగే ఆ కుటుంబానికి ఎల్ల వేలల అండగా ఉంటామని అయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నర్సింహ, మాజీ వార్డు మెంబర్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

టీబీపై అవగాహన ర్యాలీ

పెద్దకొత్తపల్లి, జనవరి 18 : మండలంలోని కల్వకోలులో శనివారం టీబీపై సీహెచ్‌వో వెంకట శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ పరీక్షలు చేపట్టారు. టీబీ పట్ల అవగాహన తోపాటు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ముక్తార్, వెంకటమ్మ, సుజాత, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,271 విద్యార్థుల గైర్హాజరు

నాగర్‌కర్నూల్, జనవరి 18 : మండలంలోని వట్టెం నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశం కోసం ఉమ్మడి పాలమూరు వ్యాప్తంగా శనివారం జరిగిన ప్రవేశ ఎంపిక పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని విద్యాలయ ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 27పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించగా 80.74శాతం విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 6,602 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 5,331 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్షా కేంద్రాల్లో 1,271 మంది విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షకు గైర్హాజరైనట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్లు, విద్యాధికారులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారన్నారు.

ఫిజిక్స్ అరుణ్‌కు విశిష్ట సాహితీ పురస్కారం

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 18 : జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత, విశ్లేషకులు, ఫిజిక్స్ అరుణ్‌కుమార్‌కు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డులు, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యం లో తెలుగు జాతీయ విశిష్ట సాహితీ పురస్కారం ప్రకటించారు. ఈనెల 21న విజయవాడలో జరిగే కార్యక్రమంలో అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా ఫిజిక్స్ అరుణ్ మాట్లాడుతూ శ్రీ కళా వేదిక జాతీయ కార్యదర్శిగా ఉంటూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో తన వంతు పాత్ర పోషిస్తున్నానని, సైన్స్, సాహిత్యంలో తన రచనలు, కవితలు, వ్యాసాలుగా ప్రముఖ దినపత్రికల ఎడిటోరియల్ పేజీలో ప్రచురించబడుతున్నాయని, తనను ప్రోత్సహిస్తున్న అన్ని పత్రికల వారికి ధన్యవాదాలు తెలిపారు. తనకు ఈ పురస్కారం ప్రకటించిన సంస్థల నిర్వాహకులు సీకేవీ రావు, రాఘవేంద్ర తోపాటు కళా వేదిక చైర్మన్ కత్తిమండల ప్రతాప్, జాతీయ కమిటీ సభ్యులు తనను ప్రోత్సహిస్తూ అభినందనలు తెలిపిన శ్రీనివాస్, నవ్యకిరణ్‌రెడ్డి, ఎల్లన్న, సంతోష్, నారాయణ, సురేశ్, జ్ఞానేశ్వర్, రామకృష్ణ, రఘునందన్‌రెడ్డి, ప్రింటింగ్, ఎలక్ట్రానిక్, డిజిటల్, మీడియాకు అరుణ్ కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు ఘన నివాళి

కొల్లాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 18 : సమాజమే దేవాలయం, ప్రజలే దేవుల్లు అనే సూక్తిని రాజకీయాలకు పరిచయం చేసిన గొప్ప మానవతావాది, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహా నీయుడు ఎన్టీఆర్ వర్ధంతిని జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకుడు ఎండీ.జాఫర్ మాట్లాడుతూ బడుగుబల హీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది, స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త, స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆ మహానాయుని సేవలను కొ